ప్రజాశక్తి

శుక్రవారం 22 ఆగస్టు 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

సెల్‌టవర్ నుంచి దిగుతున్న చల్లా రామయ్య

వికలాంగుల పింఛన్ల రద్దుపై నిరసన

- సెల్ టవర్ ఎక్కిన చల్లా రామయ్య
- సిఐటియు నాయకులు శరత్ అరెస్టు

▶ 4లో

పుస్తక ప్రియుల పాదయాత్రలో పాల్గొన్న జెసి గోపాలకృష్ణ, సాహితీవేత్తలు

ప్రపంచ చరిత్ర తెలుసుకొనేందుకు

పుస్తక పఠనం తప్పనిసరి

▶ 8లో

లంక గ్రామాలకు పొంచి ఉన్న ముప్పు

- వరద ముంపులో పైర్లు
- ఆందోళనలో రైతులు

కొల్లూరు మండలంలో వరదనీటిలో కంద, పసుపు పొలాలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. జిల్లాలో పడుతున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు రావడంతో కృష్ణా బ్యారేజి నుంచి దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. గురువారం నాడు కృష్ణా బ్యారేజి నుంచి 5.13 లక్షల క్యూసెక్కుల నీరు విడుదలయ్యింది. ఈ కారణంగా కృష్ణా పరివాహక ప్రాంతంలోని లంక గ్రామాలకు ముంపు పొంచి ఉంది. ఇప్పటికే లంక గ్రామాలకు చెందిన కంద, పసుపు, వరి పైర్లు వరద ముంపునకు గురయ్యాయి.

ఎగువన ఉన్న శ్రీశైలం జలాశయం నిండి అక్కడి నుంచి వరదనీరు నాగార్జున సాగర్ జలాశయానికి చేరుతుంది. ఇక్కడ నుంచి కూడా దిగువకు నీటి విడుదల జరుగుతుంది. ఎగువ ప్రాంతంలో మరింతగా వర్షాలు పడితే కృష్ణా బ్యారేజి నుంచి మరింతగా వరదనీరు దిగువకు చేరుతుంది. ఈ వరద ప్రవాహం ఏడు లక్షల క్యూసెక్కుల వరకు చేరితే లంకగ్రామాలు ముంపునకు గురవడంతో పాటు పంట పొలాలు కూడా నీట మునుగుతాయి. ఇప్పటికే జలవనరుల శాఖ వారు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద ఉధృతి 6.5 లక్షల క్యూసెక్కులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ఇదే జరిగితే కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండలాల్లోని 22 లంక గ్రామాలు వరద ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. వరద ముప్పు మొదటగా కొల్లూరు మండలం, చిలుమూరు లంక గ్రామాన్ని తాకుతుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఈ మండలంలోని చింతర్లంక, పెదలంక, ఈపూరులంక, గాజర్లంక, కిష్కిందపాలెం గ్రామాలలోని పల్లపు ప్రాంతంలోని కంద, పసుపు, అరటి, బొప్పాయి, కొంతమేర కూరగాయల పంటలు నీటమునిగాయి. అలాగే రేపల్లె వ్యవసాయ డివిజన్‌లో రైతులు అత్యధికులు వెద పద్ధతిలో వరిసాగు చేశారు. వరినార్లు పోసిన రైతులు కొంత మేర నాట్లు కూడా వేశారు. పల్లపు ప్రాంతంలో ఉన్న పొలాలన్నీ గత కొద్దిరోజులుగా వరదనీటిలో ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో రైతులు వరద నీటిని బయటకు పంపి పైర్లను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ కృష్ణా నదికి వరద ఉధృతి మరింత పెరిగితే ▶ 2లో

యర్రగొండపాలెంలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న జ్వరపీడితులు

ప్రజలుతున్న జ్వరాలు

- ఇంటికిద్దరు చొప్పున జ్వరపీడితులు
- ఆందోళనలో పల్లెలు

▶ మొయిన్ 5లో



లంక గ్రామాలకు పొంచి ఉన్న ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

పంట నష్టం తప్పదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గతేడాది కూడా ఆగస్టు నెలాఖరులో ఇదే తరహా వరద కారణంగా లంక గ్రామాల ప్రజలు నష్టపోయారు.

జిల్లా పరిధిలోని లంక గ్రామాలకు వరద ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి కృష్ణానది వరదల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు గురువారం కొల్లూరు మండలంలోని లంక గ్రామాలను సందర్శించారు. రైతులు, గ్రామస్తులతో సమావేశమై పంటల నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. వరదల వల్ల పంటలు దెబ్బతిన్నాయని రైతులు కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. అధికారులు వెంటనే పంట నష్టం అంచనాలను సిద్ధం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వరద విపత్తును ఎదుర్కోవాటానికి జిల్లా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని, రైతులు అధైర్యపడవద్దని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతులకు అవసరమైన చోట విత్తనాలు పంపిణీ చేస్తామన్నారు. లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మొద్దని చెప్పారు.

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

ప్రజాశక్తి-వెలిగండ్ల

గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కారం కోసం జిఎంపిఎస్ నిరంతరం పోరాడుతుందన్నారు. పోరాటాల ద్వారానే వృత్తిని కాపాడుకోగలమన్నారు. వృత్తిరక్షణ, వృత్తిదారుల సంక్షేమ కోసం 2025 ఆగస్టు 26 27 తేదీలలో ఒంగోలులో జరిగే రాష్ట్ర ఏడో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం కమ్మపాడు గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో మహాసభల కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఖండే బాలకృష్ణ మాట్లాడుతూ మండలంలోవ్యవసాయానికి అనుబంధంగా గొర్రెలు మేకల పెంపకం ప్రధానమైన జీవనాధారంగా ఉందన్నారు. గ్రామీణ స్థాయిలో సొసైటీలు, జిల్లా స్థాయిలో యూనియన్లు, రాష్ట్రస్థాయిలో ఫెడరేషన్లు ఏర్పాటు చేశారు కానీ వీటికి తగినన్ని నిధులు ప్రభుత్వాలు కేటాయించలేదన్నారు. మానవ సమాజానికి బలమైన, నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్న కీలకమైన రంగం ఇదే అన్నారు. సబ్సిడీతో రుణాలు ఇవ్వాలని, మందులు, టీకాలు, డీవార్మింగ్ కోసం బడ్జెట్లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. పెంపకందారుల సంక్షేమమే లక్ష్యంగా అనేక ఆందోళన పోరాటాలు చేస్తున్న క్రమంలో ఈనెల 26 27న ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.శేషయ్య, బోల రమణయ్య, బోల చిన్నయ్య, గోసు బాలకాశిరాజు, కమ్మనేతి నాగేశ్వరరావు, బోల బాల గురవయ్య, బోలనాగరాజు, బోల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పట్టా పోయినది

కొరిసపాడు మండలం యర్రబాలెం గ్రామానికి చెందిన సముద్రాల జయమ్మ W/o బలరామయ్య కు చెందిన ఇంటి పట్టా ఎర్రబాలెం నుండి కొరిసపాడు మండల రెవెన్యూ కార్యాలయానికి ఆటోలో వెళుతుండగా ఎక్కడనో జారిపోయినది. సర్వేనెంబర్ 296 / 1B2, 296/3A2, 296/3C లోని ప్లాట్ నంబర్ 33. ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

అడ్రస్
సముద్రాల జయమ్మ
W/o బలరామయ్య,
యర్రబాలెం గ్రామం,
కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా,
సెల్ నెంబర్. 6302381001.

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలి జిల్లా జడ్జి వారి కోర్టులో
FCOP No. 185/2024

పుచ్చకాయల @ దాసరి చిత్ర ...పిటీషనర్
Vs
పుచ్చకాయల జనార్ధన్ ...రెస్పాండెంట్

To.
పుచ్చకాయల జనార్ధన్, S/o. వెంకటేశ్వర్లు, జాహ్నవి నీట్ అకాడమీ డైరెక్టర్, పోస్ట్ ఆఫీసువద్ద, లాయర్‌పేట, ఒంగోలు అను వారికి

పై పిటీషనర్ మీ నుండి విడాకులు పొందుటకు పై నంబరున పిటీషన్ దాఖలు చేయగా మీకు నోటీసు నిమిత్తం తేది: 4-9-2025న ఉదయం గం. 10.30. ని॥లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

ఒంగోలు
తేది: 21-8-2025 ఇట్లు
P. Raghuram,
P. Vasundhara,
Advocats,
Ongole

హాస్టల్లో వసతులు మెరుగుపరచాలి

ప్రజాశక్తి-దర్శి : స్థానిక ఎల్‌పి రోడ్‌లోని ఎస్సీ బాలికల హాస్టల్‌ను గురువారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లు, డ్రైనేజీ, ఫ్లోరింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనులు ఎందుకు ఆపారని సంబంధిత కాంట్రాక్టర్లను వివరణ కోరారు. వసతి గదులను, వంటశాలను స్వయంగా పరిశీలించి వసతులను మెరుగుపరచాలన్నారు. హాస్టల్ వార్డెన్ లేకపోవడంపై ఆమె కొంత అసహనం వ్యక్తం చేశారు. ఎస్సీ బాలికల పాఠశాల స్థితిగతులపై జిల్లా కలెక్టర్ అన్సారీకి వివరిస్తానన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లతో ఫోన్లో మాట్లాడి త్వరతగతిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, టిడిపి నాయకులు సానే సుబ్బయ్య, వాసు, జూపల్లి కోటేశ్వరరావు, శ్రీనాథ్ తదితర నాయకులు ఉన్నారు.

నోటీసు
మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. NO:5/2022 IN O.S. NO:25/2002

Between :
మాకినేని శ్రీనివాసరావు ...D.H.R
మరియు
కామినేని రంగారావు వగైరాలు ...J.D.Rs

To.
1. మక్కెన వెంకయ్య తండ్రి పేరయ్య, వి.కొప్పెరపాడు గ్రామం మరియు పోస్టు బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా.(J.D.R No -2)

పై నెంబరు E.P లో D.H.R తను J.D.R. No-1 నుండి పొందిన తేది 20.11.1999 తాలుకు సేల్ అగ్రిమెంట్ షరతులు ప్రకారం పై కోర్టు వారు ఇచ్చిన డిక్రీ ప్రకారం రిజిస్టర్ సేల్ డీడ్ వ్రాసి ఇవ్వమని కోరుచూ మీపై దాఖలు కాబడిన పిటిషనులో మీకు Order 21 Rule 34 C.P.C ప్రకారం శ్రీయుత కోర్టు ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీ చేయవలసినదిగా కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. ఇందు నిమిత్తమై మీకేమైనా అభ్యంతరములు ఉన్న యెడల 26.8.2025 వ తేది ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ, వకీల్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలపవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేది 26.8.2025
అద్దంకి ఇట్లు
తేది :21.8.2025 **పంచాగ్నుల రమేష్**
అడ్వకేట్/ అద్దంకి, బాపట్ల జిల్లా
సెల్ నెం: 99487 88290.

వేలం ప్రకటన
మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్ట్‌లో
E.P. 20/22 in O.S. 2/2020

Between:-
తవ్వా సురేష్ కుమార్ ...D.Hr./పిటిషనరు
V/s
రాయనీడి సాంబ శివ ప్రసాద్ ...J.Dr./రెస్పోండెంట్

పై నెంబర్ అమలు పిటిషను లో ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తులను పై కోర్ట్ వారు బహిరంగ వేలము ద్వారా విక్రయించుటకు ఉత్తరువులు ఇచ్చి, పై కోర్ట్ లో ది 15.09.2025 తేదీన ఉదయం గం.10.30. .లగయిత్తు బహిరంగ వేలం వేయబడునని, ఇందుమూలముగా తెలియజేయుటమైనది. కావున వేలం పాటలో పాల్గొను దలచిన పాటదారులు హాజరు అయి పాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూల్ :-

Item No. 1
Prakasam District Chirala S.R.O. - Karamchedu Mandal - Karamchedu GramaPanchayat - Karamchedu village -Survey No. 666/2- an extent of Ac.1.51 cents-agriculture wet land - as bonded by
East :- Land of Daggubati Raghavaiah.
South:- Land of Jagarlamudi Mohanarao. nannapaneni koteswararao
West: - Land of Rayaneedi Seetharamaiah
North:- Donka.
D.Hr. Value Rs.3,00,000/-
Ameena value. Rs. 22,65,000/-

Item No.2.
Prakasam District Chirala S.R.O. Karamchedu Mandal-Karamchedu GramaPanchayat - Karamchedu village - Survey No's.. 40/2 an extent of Ac.6.05.1/2 cents
Agriculture wet landas bonded by
East:- Land of Donka & Lift kalva.
South:- Land of Rayaneedi Seetharamaiah
West:-Jagarlamudu Subbanna, Sumanth, Perni Venkateswarulu.
North:- Donka.
D.Hr. Value Rs.6,00,000/-
Ameena value. Rs.90,82,500/-

Item No.3.
Guntur District Peddakakani Sub.dist - Venigandla village Venigandla Gram Panchayat Area Venigandla village - Survey No.365/2B VGT VUDA Vijayawada draft lay out file No.E1/158/97 Plan -Plots No.627 and 627A vacant site an extent of 510 Square Yards [426.42 sq. meters] as bounded by:
East:- No.626,626A plots.. 76.06 feet.
South:- No.628 plot. 60.00 feet.
West:- 33 feet width road left by vendors 70.00 feet.
North.- 33 feet width road. 60.00feet.
D.Hr. Value Rs.2,00,000/-
Ameena value. Rs.25,50,000/-

వేలం తేది : 15.09.2025
ఫర్ధర్ హియరింగ్ : 22.09.2025

// కోర్ట్ వారి ఉత్తరువుల మేరకు //

పర్చూరు.
ది: 18.08.2025 ఇట్లు
పోతిని సురేంద్ర
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి
D.Hr. తరపు అడ్వకేటు

వేలం ప్రకటన
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్ట్‌లో
E.P.No. 20/2025 O.S. 112/2024

Between:-
వెర్రిబోయిన శ్రీనివాసరావు ...డిహెచ్ఆర్/పిటిషనరు
V/s
పాలపర్తి శ్రీకాంత్ రెడ్డి ...జే.డి.ఆర్/ రెస్పోండెంట్

పై నెంబర్ అమలు పిటిషను లో ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తులను పై కోర్ట్ వారు బహిరంగ వేలము ద్వారా విక్రయించుటకు ఉత్తర్వులు ఇచ్చి, పై కోర్ట్ లో ది. 12.09.2025 తేదీన ఉదయం గం.10.30. ని.లగయిత్తు బహిరంగ వేలం వేయబడునని, ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుటమైనది. కావున వేలంపాటలో పాల్గొను దలచిన పాట దారులు హాజరు అయి వేలము పాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూల్ :-
Bapatla District - Parchur S.R.O. Parchur Mandal Cherukuru Village -Survey No.710/3 an extent of Ac.1.12.cents agriculture land as bounded by:
East:- R & B Road.
South:- Palaparthy BhaskaraReddy.
West:- Panta Kalva (field canal)
North:- Palaparthy Bapireddy.
defendant's undivided 3/4 share an extent of Ac.0.82. cents out of Ac. 1.12. cents.
D.Hr. Value Rs. 3,00,000/-
Ameena Value Rs. 15,00,000/-
వేలం తేదీ. 12.09.2025
ఫర్ దర్ హియరింగ్ 19.09.2025

// కోర్ట్ వారి ఉత్తరువులమేరకు //

పర్చూరు
ది.18.08.2025 ఇట్లు
పోతిని సురేంద్ర
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి
D.Hr తరపు అడ్వొకెటు

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P.: 19/2024

బిట్వీన్:-
పోలూరి లక్ష్మి తిరుమల ...పిటీషనర్
వర్సెస్
బద్దిగం విజయ్ కుమార్ రెడ్డి ...రెస్పాడెంట్

To
బద్దిగం విజయ్ కుమార్ రెడ్డి తండ్రి పేరు లేటు శ్రీనివాసరెడ్డి, శ్యామలవారి పాలెం గ్రామము, యద్దనపూడి మండలం, బాపట్ల జిల్లా, పర్చూరు డి.ఎమ్.సి.

పై నెంబరు గల H.M.O.P NO:19/2024 గా గల విడాకుల కొరకు వేసిన పిటీషన్ ను పిటీషనరు దాఖలు చేసి పై తెలిపిన చిరునామాదారులైన మీకు ఎన్నిమార్లు నోటీసులు కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టుద్వారా కూడా చేరనందున మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ, ది. 28-08-2025 న ఉదయం 10.30ని॥లకు పై కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో H.M.O.P NO:19/2024 గా గల పిటీషన్ ను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయటమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ-28-08-2025
యమ్. రవీంద్రనాథ్ రెడ్డి
పూరిమిట్ల జాన్ బాబు
తులసి రాజేష్
వాది తరపు న్యాయవాదులు - పర్చూరు

మహారాజశ్రీ శ్రీకాకుళం జిల్లా 4వ అదనపు జిల్లా జడ్జి కం ఎస్సీ& ఎస్టీ కోర్టు శ్రీకాకుళం.
M.V.O.P No: 78/2025.

Between:
Jigili Kalyan .....Petitioner
And:
Y. Ram Prasad and others ....Respondents

To,
R-2: Y. కిరణ్ కుమార్ S/o సంగయ్య డోర్ నెం:.1-150, శివాలయం దగ్గర, జోగన్నగని, కారంచెడు, ప్రకాశం జిల్లా.

NOTICE

పై నెంబరు కోర్టులో పై నెంబరు పిటిషనరు మీ పైన వేసిన నష్టపరిహారం నిమిత్తము వేసిన కేసులో మీ హాజరు నిమిత్తము **తే 17-09-2025 దీన వాయిదా అయి ఉన్నది** కావున **తే 17-09-2025 దీని ఉదయం గం॥లకు 10:30 నిమిషములకు** పై కోర్టులో మీరు స్వయంగా గాని వకీల్ ద్వారా గాని హాజరై మీకు ఆక్షేపణలు తెలియజేసుకోవలేను లేని ఎడల మీ పరోక్షమందు కేసు తీర్మానము జరుపబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పాడి సీతన్నాయుడు
ఆడ్వకేట్,
శ్రీకాకుళం, ఫోన్: 8332967399.

నోటీసు
మహారాజశ్రీ ది ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ 571/2022 ఇన్ ఐ.పి. నెం. 2/2019

కందిమల్ల రామాంజనేయులు ...పిటిషనర్ (Debtor)
యెదిరి
మన్నే హనుమంతరావు వగైరాలు.
....రెస్పాండెంట్సు (Creditors)

టు.
రెస్పాండెంట్సు
L.Rs of Gurram Anjamma
1) R-249, కాట్రగడ్డ లతా, D/o. గుర్రం వెంకయ్య, మణికంఠ కాంప్లెక్స్, లంబాడీ డొంక, ఒంగోలు పట్టణము,
2) R-250, ముప్పవరపు ప్రతిమ, w/o. మురళి, మణికంఠ కాంప్లెక్స్, లంబాడీ డొంక, ఒంగోలు పట్టణము,
L.Rs of Desu Sambrajya,
3) R-251, కూనం వెంకట నాగరాజలక్ష్మి, w/o. రామచంద్ర రావు, C/o. దేసు వెంకట నాగ రమేష్, సుజాత నగర్, ఒంగోలు పట్టణము.
4) R-253, దేసు అరుణకుమారి, D/o. రాధాకృష్ణ మూర్తి, C/o. దేసు శ్రీనివాసరావు, 1st. లైను సుజాత నగర్, ఒంగోలు పట్టణం.
5) R-254, దేసు అన్నపూర్ణ, D/o. రాధాకృష్ణ మూర్తి, C/o. దేసు శ్రీనివాసరావు, 1st. లైను సుజాత నగర్, ఒంగోలు పట్టణం.
6) R-255, కునం వెంకటనాగలక్ష్మి, w/o. విశ్వనాధం C/o. దేసు వెంకట నాగ రమేష్, సుజాత నగర్, ఒంగోలు పట్టణం.

పై నెంబరు ఇన్సాల్వెన్సి పిటిషనులో మరణించిన వారి వారసులుగా మిమ్ములను 249 నుండి 255 రెస్పోండెంట్స్ పార్టీలుగా చేర్చమని కోరుతూ అనేకసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వార నోటీసులు అందచేయటమైనది. పై నెంబరు పిటిషను మీ హాజరు నిమిత్తమై ది. 08-09- 2025 కు వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఆరోజున ఉదయం గం. 10-30 ని.లు పై కోర్టు వారి యెదుట స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వార గాని హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొనగలరు. లేనియడల మీ పరోక్షముగా పై కేసును తీర్మానించుదురని తెలియ జేయటమైనది.

వాయిదా తేదీ : 08-09-2025
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వుప్పెల వెంకట రెడ్డి, M.A, LL.M
యన్నం శేషు కుమారి, B.A., LL.B
గుంటూరు, సెల్ నెం. 9397076226.
పశుపులేటి గోపాలరావు, ఒంగోలు.
పిటిషనరు తరుపు న్యాయవాదులు.

మహారాజ శ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. NO: 40/2025

వల్లంకొండ బాల పవన్ కిషోర్ ...వాది
వర్సెస్
గడియపూడి వెంకటనారాయణ ...ప్రతివాది

TO, గడియపుడి వెంకటనారాయణ, తండ్రి చిన్న యలమంద, వయస్సు 36సం., పొదిలి టౌన్, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

అనువారికి పై నెంబరు దావాలో నీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నీకు పలుమార్లు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం వాయిదా తే.16-09-2025ది అయి ఉన్నది. కావున పై తేదీన ఉదయం గం.10-30 ని.లకు నీవు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ పరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ :16-09-2025
తేదీ,:21-08-2025 ఇట్లు
బోడిగారి వెంకటేశ్వర్లు,
బి.ఎ.ఎల్.ఎల్.బి, అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9985436688

IN THE COURT OF THE CHAIRMAN MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-V ADDITIONAL DISTRICT JUDGE:
AT :: MIRYALAGUDA
M.V.O.P.NO. 07 OF 2025

BETWEEN:
Manda Mosha & others
... Petitioners/Claimants
AND
Manukonda Srikanth & others
...Respondents/Respondents

Manukonda Srikanth S/o Subba Rao, aged: 35 years Occ: Driver R/o Venkateshwara colony, Ongole town, Prakasham District A.P State.
...Respondent No.1

The above-named petitioner filed the above OP against you for claiming compensation. The summons sent to your address through court is being returned as un-served. The above matter is stood posted to 03-11-2025 for your appearance. Therefore, you are hereby informed to appear either personally or through your duly appointed advocate in the above court at 10.30 a.m., on the said date, by treating this notice as summon. If you failed to appear on the said date, the said matter will be decided in your absence by the said court.

(WITH THE PERMISSION OF THE COURT)
A.NARENDAR REDDY B.A.,B.L.,
Advocate,
H.No.28-927, Vidyanager,
Miryalguda.
Cell:9989896830

ప్రజాశక్తి
3
శుక్రవారం 22 ఆగస్టు 2025

'వీరులోడు' కుంట వద్ద తవ్వకాలు

- ఫారెస్టు అధికారుల దాడులు
- ఇద్దరు నిందితులు అరెస్టు
- జెసిబి, కమాండర్ జీపు స్వాధీనం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలం నల్లమల అటవీ ప్రాంతంలోని చెన్నుపల్లి సమీపంలోనున్న పురాతన వీరులోడుకుంట స్వామి దేవస్థానం వద్ద బుధవారం రాత్రి కొంతమంది దుండగులు అక్రమ తవ్వకాలకు పాల్పడ్డారు. పక్కా సమాచారంతో అటవీ శాఖ సిబ్బంది దాడులు నిర్వహించారు. దీంతో కొందరు పరారయ్యారు. అటవీ శాఖ సిబ్బంది ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని జెసిబి, కమాండర్ జీపును స్వాధీనం చేసుకున్నారు.

అధికారులు స్వాధీనం చేసుకున్న జీపు, జెసిబి

గుప్తనిధుల కోసమే తవ్వకాలా..

వీరులోడు స్వామి దేవస్థానం సమీపంలో తవ్వకాలు జరపడంతో చర్చనీయాంశంగా మారింది. గుప్త నిధులు దాగి ఉంటాయన్న నమ్మకంతోనే ఈ తవ్వకాలు జరిగి ఉంటాయని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో జెసిబితో గుంతలు తవ్వడం యాదృచ్ఛికం కాదని, ప్రణాళికాబద్ధంగా జరిపి ఉంటారని భావిస్తున్నారు. ఈ ఘటనపై గంజివారిపల్లి అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ కరిముల్లా గురువారం మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు తమ బృందంతో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నట్లు తెలిపారు. ఆ సమయంలో జెసిబితో తవ్వకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ రాకను చూసి అక్కడున్న కొంతమంది పారిపోయినట్లు తెలిపారు. ఇద్దరిని మాత్రం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. జెసిబి,కమాండర్ జీపును స్వాధీనం చేసుకుని యర్రగొండపాలెంలోని గంజివారిపల్లి అటవీ క్షేత్ర కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. తవ్వకాలకు గల కారణాలు తెలుసుకునేందుకు నిందితులను విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఉపాధ్యాయుడికి గాయాలు

ప్రజాశక్తి-కొండపి

కారు వెనుక నుంచి బైకును ఢీకొన్న ఘటనలో ఓ ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని ముప్పవరం ఎస్సి కాలనీ వద్ద గురువారం చోటు చేసుకుంది. పెరిదేపి గ్రామానికి చెందిన పౌల్ బైకుపై ముప్పవరం ఎస్సి కాలనీకి వస్తుండగా వెనుక కారు ఢీకొంది. దీంతో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో కొండపి ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రథమ చికిత్స అనంతరం ఒంగోలు రిమ్స్‌కు తరలింతరు.

23న టిడిపి సమావేశం

ప్రజాశక్తి-కొండపి

టిడిపి కొండపి నియోజకవర్గ విస్తతస్థాయి సమావేశం మరియు మండల కమిటీ సమావేశం ఈనెల 23న నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. కొండపిలోని కామేపల్లి రోడ్డులోనున్న శ్రీ సీతా రామకళ్యాణ మండపలో ఉదయం 11గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘింక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి , జోనల్ ఇన్‌ఛార్జి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి , రాష్ట్ర మార్టిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య హాజరుకానున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

రమణయ్యను అభినందిస్తున్న నాయకులు

ముప్పాళ్ళ పిఎసిఎస్ చైర్మన్‌గా రమణయ్య బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-పొన్నలూరు

ముప్పాళ్ళ పిఎసిఎస్ చైర్మన్‌గా మంగపతివారిపాలెంకు చెందిన మన్నెం రమణయ్య, డైరెక్టర్లుగా పాత సింగరబొట్ల పాలెంకు చెందిన చల్లా శ్రీనివాసరెడ్డి, ముప్పాళ్లకు చెందిన దేవరపల్లి వెంకటరామిరెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ రమణయ్య మాట్లాడుతూ సహకార సంఘం అభివృద్ధికి తమ వంతు కషి చేస్తామన్నారు. రైతులకు రుణాలు, విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ అధ్యక్షుడు మండవ ప్రసాద్, నాయకులు కర్ణ కోటిరెడ్డి, గుమ్మళ్ల వెంకట్రావు, మాజీ సర్పంచి పల్లపోతు ప్రసాద్, మండవ మురళీమోహన్, వెలగపూడి శ్రీనివాసరావు, ఉన్నం శ్రీనివాసరావు, రాఘవరెడ్డి, రమణారెడ్డి, మాధవరెడ్డి, పాతూరు కోటయ్య, టిడిపి జరుగుమల్లి అండల అధ్యక్షుడు రవీంద్ర, కొణిజేటి రవికుమార్, మహేంద్ర, నాయుడు, మల్లికార్జున, దాసరి కష్ణారావు, ఉన్నం కొండలరావు, బ్రహ్మయ్య, సన్నమూరి నరసింహ అనుమోలు సుధాకర్. టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

పొగాకు రహిత సమాజం నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఇఒ తన్నీరు బాలాజీ తెలిపారు. మండల పరిధిలోని తూర్పు నాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కషి ప్రతిభ గుర్తించి నేషనల్ టుబాకో కంట్రోలర్ ప్రోగ్రాం విద్యాశాఖ పరిధిలోని పాఠశాలలో పొగాకు ఉత్పత్తులు వినియోగం వల్ల కలిగే నష్టాలను గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్‌వి. సుధారాణి, ఎన్‌టీసీపీ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిభ కనపర్చి పొగాకు 8 రకాలు ఉత్పత్తుల నిర్మూలించాలని, వాటి వల్ల కలిగే నష్టాలను గురించి వివరించారు. అనంతరం 9 తరగతి విద్యార్థిని జాహ్నవి, 8 తరగతి విద్యార్థి శ్యామ్ ప్రతిభను ప్రోత్సహిస్తూ (టిఒఎఫ్ఇఐ) సంస్థ ద్వారా విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె. మాధురి నిర్మలాదేవి, సిబ్బంది పి. సురేష్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి-చీమకుర్తి

నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బ్లాక్ డే పాటిస్తూ తహశీల్దారు కార్యాలయం ఎదుట గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలన్నారు. ఎఫ్ఆర్ఎస్ రద్దు చేసి రిటైర్డ్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు వేతనాలు పెంచలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2019 నుంచి వేతనాలు పెంచలేదన్నారు. 2024లో 42 రోజులు సమ్మె సందర్భంగా వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చినట్లు తెలిపారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంపుదల గురించి పట్టించుకోకుండా, పని భారం పెంచిందని విమర్శించారు. పోషణ ట్రాకర్‌తో ఇబ్బంది, సరైన సిగ్నల్స్ లేక ఫోన్లు పనిచేయక అంగన్‌వాడీలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు విజయ ,మాధవి ,శారద, మస్తానమ్మ, నాగరత్నం, సారమ్మ, రేవతి, సిఐటియు నాయకుడు శీలం ఆదినారాయణ పాల్గొన్నారు.

గణేష్ మండపాలకు అనుమతి తీసుకోవాలి : ఎస్పి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతారణంలో నిర్వహించుకోవాలని ఎస్‌పి ఎఆర్.దామోదర్ తెలిపారు. వినాయక చవితి వేడుకల సందర్భంగా పాటించాలని నియమ నిబంధనలు , తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్‌పి పలు సూచనలు చేశారు. వినాయక చవితి వేడుకలలో భాగంగా పందిళ్లు/మండపాలు ఏర్పాటు చేయాలనుకునే వారు తప్పనిసరిగా పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. మండపాలను ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పందిళ్ళు/ మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందస్తుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. కమిటీ వారు అన్ని బాధ్యతలను చూసుకోవాలన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు మండల పాల వద్ద ఇసుక, నీళ్ళ మరియు ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు (అగ్ని మాపక పరికరాలు) అందు బాటులో ఉంచుకోవాలన్నారు. మండపాల వద్ద అధిక శబ్ద కాలుష్యాన్ని కలిగించే స్పీకర్లు వినియోగించకూడదు. స్పీకర్లు ఉదయం 6:00 గంటల నుంచి రాత్రి 10:00 గంటల వరకే వినియోగించుకోవాలన్నారు. వినాయక చవితి పర్వదినం, ఉత్సవాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఎస్‌పి ఆదేశాలు జారీ చేశారు.

నాగమ్మకు మాజీ మంత్రి సురేష్ నివాళి

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం ముప్పవరం గ్రామానికి చైందిన వైసిపి నాయకుడు మాదాల సుబ్బారావు మేనత్త నాగమ్మ బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం గురించి తెలుసుకున్న వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిఎసి సభ్యులు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గురువారం నాగమ్మ మతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, వైసిపి మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు, నాయకులు మండవ మాలకొండయ్య, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు యామవరపు వీర వసంతరావు, హరిబాబు, ఎంపిటిసి మాదాల మాధురి తదితరులు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సురేష్

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-మద్దిపాడు

పారిశుధ్య విషయంలో గ్రామస్తుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని ఎంపిడిఒ జ్యోతి తెలిపారు. మండల పరిధిలోని దొడ్డవరం గ్రామ సచివాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించారు. పారిశుధ్యం అధ్వానంగా ఉండడంతో పారిశుధ్య కార్మికులు, క్లాప్ మిత్రులతో పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇకనుంచి గ్రామంలో పారిశుధ్య విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని, అందుకు మీ సహకారం అవసరమని ఎంపిడిఒ తెలిపారు. పని ఎక్కువగా ఉంటే ఒకరికొకరు సహకారం అందించుకొని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా కృషి చేయాలన్నారు. చెత్తను తరలించే రిక్షాలకు రిపేర్లు ఉన్నాయని ఎంపిడిఒ దష్టికి తీసుకురాగా వాటిని వెంటనే మరమ్మతులకు చేయించి వినియోగంలో తీసుకురావాలని అధికారులుకు సూచించారు. కార్మికులు కూడా తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పూనూరి సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి రాజా రమేష్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి అందజేత

ప్రజాశక్తి-శింగరాయకొండ

శానంపూడి గ్రామానికి చెందిన గద్దె కోటయ్య 60వ పుట్టినరోజు, షష్టిపూర్తి సందర్భంగా ఆయన సతీమణి సంధ్యారాణి మరియు కుటుంబ సభ్యుల సమేతంగా ద్వారకా నగర్ ప్రభుత్వ పాఠశాల మరియు హెచ్‌పి. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.10 వేల విలువైన విద్యాసామగ్రిని గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె కోటయ్య మాట్లాడుతూ పిల్లల విద్యావద్ధిని దష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు, న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా దాతలకు కతజ్ఞతలు తెలిపారు. పాఠశాల సిబ్బంది కోటయ్య దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనూష, షేక్ రేష్మ లు, చిమ్మిరి చెంచురామయ్య, బ్రహ్మయ్య, కోడిపల్లి రాంబాబు, నర్రా శ్రీనివాసులు, వీరస్వామి, ఏడుకొండలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అవయవదానం అభినందనీయం

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి రమాదేవి

జ్ఞాపిక అందజేస్తున్న సిపిఎం నాయకురాలు డి రమాదేవి

ప్రజాశక్తి - పర్చూరు

భర్త చనిపోరన్న బాధలోనూ సమయస్ఫూర్తితో ఆదర్శంగా ఆలోచన చేసి భర్త ఆలోచనలను గౌరవించడం అభినందనీయమని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు డి రమాదేవి అన్నారు. మండలంలోని నాగులపాలెంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముద్దన వెంకట్రావు పెద్దకర్మ కుటుంబీకులు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడారు. విద్యార్థి దశలో వెంకట్రావు విద్యార్థి ఉద్యమంలో తమతో కలిసి పనిచేశారని నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత ఆయన చేసిన సేవా కార్యక్రమాలు, ఆయన భార్య ఉషారాణి పని చేసిన పాఠశాలల్లో ఆయన చేసిన కృషిని పలువురు గుర్తు చేశారు. సమాజానికి ఎంతోకొంత సహాయపడాలన్న ఆయన ఆలోచనను మరణంలోనూ మరో నలుగురి ప్రాణాలు కాపాడే విధంగా ఆలోచన చేయడం గొప్ప విషయమని అన్నారు. వెంకట్రావు జ్ఞాపకంగా కుటుంబ సభ్యులు అవయువ దానం చేయడాన్ని అభినందిస్తూ సిపిఎం జ్ఞాపికను వెంకట్రావు సతీమణి ఉషారాణికి అందజేశారు. ఈ సందర్భంగా ఉషారాణి తోపాటు కూతురు, కుమారుడు, అక్క, చెల్లెళ్లు, కుటుంబ సభ్యులను అభినందించారు. వెంకట్రావు జీవిత విశేషాలతో ప్రచురించిన స్మారక సంచిక మొదటి ప్రతిని రమాదేవి, మిగతా సభ్యులకు వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఆమెతోపాటు సిపిఎం నాయకులు పెంట్యాల నరసింహారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, పి కొండయ్య, ఎన్ బాబురావు, కొల్లా వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, డేవిడ్ పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్ల రద్దుపై నిరసన

- సెల్ టవర్ ఎక్కిన చల్లా రామయ్య
- సిఐటియు నాయకులు శరత్ అరెస్టు
- మద్దతుగా మాజీ మంత్రి నాగార్జున

వికలాంగ బాలుణ్ణి అధికారులకు చూపుతున్న శరత్

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగుల పెన్షన్లు తొలగింపును నిరసిస్తూ వైసిపి దివ్యంగుల విభాగం జిల్లా అధ్యక్షులు, సంచార జాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు చల్లా రామయ్య తహశీల్దారు కార్యాలయం ఎదురు ఎయిర్ టెల్ సెల్ టవర్ ఎక్కి సమస్య పరిష్కరించే టవరు దిగేది లేదని కూర్చున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన 35వేల పైచిలుకు వికలాంగుల పింఛన్లు పునరుద్ధరించాలని, జిల్లాలో 3824 దివ్యాంగుల పెన్షన్లు పునర్దించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ హామీ ఇచ్చేవరకు టవర్ దిగేది లేదని భీష్మించుకుని కూర్చున్నాడు. పింఛన్లు తొలగించిన కొందరు వికలాంగులు అక్కడకు చేరుకుని పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. నూటికి నూరు శాతం కాళ్లు చొచ్చుబడి 15ఏళ్ల వికలాంగుడికి పెన్షన్ తొలగించడం ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో వైకల్యం ఉన్న బాలుడికి పెంఛను రద్దు చేయడం ఏమిటని సిఐటియు నాయకులు కె శరత్ తోపాటు పలువురు వికలాంగులు అధికారులను నిలదీశారు. మండుతున్న ఎండలో వికలాంగ బాలుణ్ణి రోడ్డుపై పడుకోబెట్టి తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు ఆ బాలుడిని బలవంతంగా అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని సెల్ టవర్ వద్ద నినాదాలు చేస్తున్న శరత్‌ను పోలీసులు అరెస్టు చేసి బలవంతంగా తమ వాహనంలో ఎక్కించుకొని వెదుళ్ళపల్లి పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. దీంతో ఆగ్రహించిన వికలాంగులు పోలీసులు వైఖరికి నిరసిస్తూ పెద్ద ఎత్తున పోలీసు వ్యతిరేక నినాదాలు చేశారు. శరత్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు వ్యక్తిగత పూచీకత్తుపై విడిచిపెట్టారు.

మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున మద్దతు

చల్లరామయ్యకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన వైసీపీ నాయకులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో సెల్ టవర్ వద్ద నుండి వైసిపి నాయకులను పోలీసులు తరిమికొట్టారు. పోలీసులకు ఎదురు తిరిగిన నలుగురిని బలవంతంగా లాక్కెళ్ళి పోలీసు స్టేషన్లకు తరలించారు. దీంతో సమాచారం అందుకున్న మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున నిరసన తెలుపుతున్న ప్రదేశానికి చేరుకున్నారు. కలెక్టర్ వస్తేనే సెల్ టవర్ దిగుతానని కూర్చున్న చల్లా రామయ్యను సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేద్దామని, దిగి రమ్మని కోరారు. ఎట్టకేలకు రామయ్య సెల్ టవర్ దిగారు. సెల్ టవర్ దిగిన వెంటనే చల్లారామయ్యను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించేందుకు పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. దీంతో కొంతసేపు నాగార్జునకు డిఎస్పి రామాంజనేయులు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరిగింది. ఎట్టకేలకు దివ్యాంగుల పెన్షన్లు తొలగింపుపై అర్జీని మేరుగు నాగార్జునతో కలిసి చల్లా రామయ్య ఆర్డీఒ పి గ్లోరియాకు అందజేశారు. వికలాంగుల నాయకులతో చర్చలు జరిపిన వారిలో మున్సిపల్ కమిషనర్ రఘునాధరెడ్డి, తహశీల్దారు సలీమా, వికలాంగుల సంక్షేమ శాఖ పిడి ఉన్నారు. అనంతరం రామయ్యను ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు చల్లా రామయ్యపై కేసు నమోదు చేసినట్లు సిఐ రాంబాబు తెలిపారు. అంతకు ముందు శాంతి భద్రతను విఘాతం కలిగిస్తున్నారన్న కారణంతో పలువురు వైసిపి నాయకులను పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐలు విజయ్ కుమార్, చంద్రావతి, పోలీసు సిబ్బంది డిఎస్పి ఆధ్వర్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టారు. చల్లారామయ్యకు సంఘీభావం తెలిపిన వారిలో వైసిపి నాయకులు చేజర్ల నారాయణరెడ్డి, కోకి రాఘవరెడ్డి, కాగిత సుధీర్ బాబు, మల్యాద్రి పాల్గొన్నారు.

ఆర్డీఒకు వినతి పత్రం అందిస్తున్న చల్లా రామయ్య

వరద బాధితులకు సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - కొల్లూరు

వరద ముంపు గ్రామాల్లో కలెక్టర్ జి వెంకట మురళి గురువారం పర్యటించారు. మండలంలోని చిలుమూరు లంక గ్రామంలో నివాసం ఉంటున్న ఎస్టి కుటుంబాలకు నిత్యవసర సరుకులు తహశీల్దారు బి వెంకటేశ్వర్లు గురువారం అందజేశారు.

నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న తహశీల్దారు

మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యవర్గం

మున్సిపల్ వర్కర్స్ జిల్లా కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - చీరాల

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధమ మహాసభ బుధ, గురువారాల్లో చీరాలలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులు పెనుమాక ఆదాం, ప్రధాన కార్యదర్శి గుంటగాని ఇమ్మానియేల్, కోశాధికారి వి రత్నబాబు బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులు చిమట వీరాస్వామి, డి ప్రభాకర్, జి కోటేశ్వరమ్మ, యు సామెల్, కార్యదర్శులు వై సింగయ్య, నూతలపాటి రాజు, బత్తుల విశ్వేశ్వరరావు, ఎం అంకారావు, దాసరి అలివేలు, సభ్యులు దుడ్డు సామ్యూల్, గేరా క్రాంతి సాగర్, కట్టా వెంకటరావు, గొల్లప్రోలు శివ నాగేశ్వరరావు, కె కాంతారావు, పండ్లూరి సురేష్, కె వెంకటేశ్వర్లు, ఎం కోటయ్య, జ్యోతి వెంకటరావు, ఎన్ రవిబాబు, సిహెచ్ ప్రమీల ఎన్నికయ్యారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు సమక్షంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ సభలో ప్రవేశపెట్టగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె సామ్రాజ్యం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎం వసంతరావు, సిఐటియు చీరాల అధ్యక్షులు ఎన్ బాబురావు పాల్గొన్నారు.

వింత పత్రం అందజేస్తున్న బాధితులు

ఫైనాన్స్ వేధింపుల నుండి రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలో అధిక వడ్డీలు కట్టాలని వేధింపులకు గురిచేస్తున్న మైక్రోఫైనాన్స్ సంస్థ నుండి బాధితులకు రక్షణ కల్పించాలని బాధితులు స్థానిక ఐఐహెచ్‌ఎఫ్‌ఎల్ బ్రాంచ్ ముందు గురువారం ధర్నా చేశారు. అనంతరం తహశీల్దారు కార్యాలయం, పోలీసు స్టేషన్లో వినతి పత్రం అందజేశారు. బాధిత మహిళలు ఐద్వా, సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. పేదలకు ఇళ్ల పట్టాలపై రుణం ఇస్తామని నమ్మించి ఏజెంట్ల ద్వారా తక్కువ వడ్డీ అని ఇంగ్లీషులో ఉన్న రుణ ఒప్పందాలపై సంతకాలు పెట్టించుకున్నారని అన్నారు. ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు ఇచ్చిన ఒరిజినల్ ఇంటి పట్టా, బ్యాంక్ అకౌంట్, కాళీ చెక్స్ తీసుకొని వాళ్ల దగ్గర పెట్టుకుని బెదిరిస్తున్నారని అన్నారు. 30శాతం వడ్డీ వసూలు చేస్తున్నారని అన్నారు. రాత్రిపూట మహిళలకు ఫోన్లు చేయటం, వేధించడం వంటివి చేయకూడదని, అర్ధరాత్రి ఇళ్ల తలుపులు కొట్టడం, ఈఎంఐ చెల్లించటం ఒక నెల ఆలస్యమైతే నిత్యం ఫోన్స్ చేసి వేధిస్తున్నారని అన్నారు. బాధిత కుటుంబాలు కూచిపూడి బసవమ్మ, కొక్కిలిగడ్డ దుర్గప్రసాద్, కర్రీ మోషే, కంచర్ల సింధుదేవి, వై తిరుపతమ్మ, చిప్పల కృష్ణంరాజు, సిపిఎం అనుబంధ సంఘాల నేతలు కె రమేష్, కె నాంచారమ్మ, వి ధనమ్మ పాల్గొన్నారు.

సమిష్టిగా అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - పర్చూరు

అందరూ సమిష్టిగా వైసిపి అభివృద్ధికి కృషి చేయాలని దళిత నాయకులు పేర్కొన్నారు. మండలంలోని బోడవాడలో జరిగిన రాయపూడి జాషువా తండ్రి సాల్మన్ సంస్మరణ సభలో పలువురు వైసిపి నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాలేపోగు రాంబాబు, నూతలపాటి బలరాం, గర్నెపూడి రవిచంద్, కట్టా రత్నరాజు, కూరాకుల ఇస్సాకు, వంకాయలపాటి భాగ్యారావు, గేరా స్వరాజ్ కుమార్, మాచవరపు రవి కుమార్, మున్నంగి వీరయ్య, శామ్యూల్, కార్తీక్ పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్య సహాయం అందజేస్తున్న ఎంపిడిఒ రమణ

అనాథలకు మిషన్ వాత్సల్య వరం

ప్రజాశక్తి - బట్టిప్రోలు

మండలంలోని కె పల్లెకోన జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 6వ తరగతి విద్యార్థిని పులివర్తి నాగ సింధు, సూరేపల్లి ఎంపీపీ (హెచ్ఇ) పాఠశాల 4వ తరగతి విద్యార్థి పులివర్తి వినీత్ రాజుకు మిషన్ వాత్సల్య పథకం కింద గుర్తించి 6నెలలకు రూ.30 వేల చొప్పున ఆర్థిక సహాయం మంజూరు చేయించేందుకు కృషి చేసినట్లు ఎంపిడిఒ ఎస్ వెంకట రమణ తెలిపారు. ఈ మేరకు ఇద్దరు విద్యార్థుల సంరక్షకురాలు చిలుమూరి కుమారికి అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ నీలం దేవరాజ్, సూరేపల్లి పాఠశాల హెచ్‌ఎం పి కిషోర్ పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలు బహుకరిస్తున్న దాత శ్రీనాద్

విద్యుత్ దీపాలు బహూకరణ

ప్రజాశక్తి - యద్దనపూడి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు విద్యుత్ దీపాలు గురువారం అందజేశారు. మండలంలోని పూనూరుకు చెందిన ఎన్ఆర్ఐ శ్రీనాథ్ బత్తుల కోటిస్వామి జ్ఞాపకార్థం తన సొంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం దాతల కృషి అభినందనీయం అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించే విధంగా తరిఫీదు ఇవ్వాలని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహాయం చేసిన దాతలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఫిజిక్స్ జూనియర్ లెక్చరర్ వాణిబాల, టిజిటి సరిత, మండల సమాఖ్య అధ్యక్షురాలు కృష్ణవేణి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆత్మ డిపిడి విజయనిర్మల

పొగాకుకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలి

ప్రజాశక్తి - అద్దంకి

పొగాకుకు ప్రత్యామ్నాయంగా అపరాలు సాగు చేసుకోవాలని ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయనిర్మల సూచించారు. ఆత్మ ప్రకాశం జిల్లా సౌజన్యంతో మండలంలోని కొంగపాడులో వివిధ పంటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులపై గురువారం శిక్షణ నిర్వహించారు. పొగాకుకు ప్రత్యామ్నాయంగా అపరాలు, మొక్కజొన్న, జొన్న పంటలు సాగు చేయాలని సూచించారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మురళీధర్ నాయక్ మాట్లాడుతూ మినుము, కంది, పెసర, శనగ పంటల సాగు, ఎరువులు, నీటి యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు గురించి తెలిపారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎం ఉష మాట్లాడుతూ అపరాల పంటల్లో విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని చెప్పారు. రసం పీల్చు పురుగుల నివారణకు ఇమిడా క్లోప్రిడ్ 5 ఎంఎల్ కేజీ విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేయాలని సూచించారు. ఎడిఎ బి ఎఫ్రాయిము మాట్లాడుతూ కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం బర్లీ పొగాకు సాగు చేయవద్దని సూచించారు. ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ రామిరెడ్డి, విఎఎ సాయిబాబు, ఎఇఒ కోటేశ్వరరావు, మణికేశ్వరం సొసైటీ అధ్యక్షుడు నర్రా బ్రహ్మానందం, గుడిపూడి బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రిస్కిల్ల, మస్తాన్ వలి పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై పోరాటాలకు సన్నద్ధం : ఐద్వా

- 19 మందితో జిల్లా కమిటీ ఎన్నిక
- నూతన అధ్యక్ష కార్యదర్శులుగా సయ్యద్ షర్మిల, కంకణాల రమాదేవి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు, ప్రజా సమస్యలపై పోరాటాలకు సన్నద్ధం కావాలని ఐద్వా జిల్లా 13వ మహాసభ తీర్మానించినట్లు సంఘ నూతన అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ షర్మిల, కంకణాల రమాదేవి తెలిపారు. ఈనెల 19, 20 తేదీల్లో కొండపిలో నిర్వహించిన ఐద్వా జిల్లా మహాసభల నిర్ణయాలను గురువారం పత్రికలకు విడుదల చేశారు. మహాసభల్లో సయ్యద్ షర్మిల జిల్లా అధ్యక్షురాలిగా, కంకణాల రమాదేవి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.7 మంది ఆఫీస్ బేరర్లు, 19 మందితో జిల్లా కమిటీ ఎన్నికైనట్లు రమాదేవి తెలిపారు. 8 తీర్మానాలను ఆమోదిస్తూ మహిళా అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచామన్నారు.మహాసభల్లో ప్రధానంగా డ్వాక్రా సంఘాల బలోపేతం, జీరో వడ్డీ హామీ అమలు, ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 45,342 స్వయం సహాయక సంఘాల్లో 4.57 లక్షల మహిళలు ఉన్నట్లు తెలిపారు. వారు బ్యాంకుల్లో సంవత్సరానికి దాదాపు రూ. 400 కోట్లు పొదుపు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఆ నగదును ఇతర అవసరాలకు మళ్లిస్తోందని విమర్శించారు. పేద మహిళల్లో పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం, నాయకత్వ సామర్థ్యాల పెంపు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యాలుగా మహాసభ తీర్మానిం చిందన్నారు.18 నుంచి 56 ఏళ్ల మహిళలకు మహాశక్తిపథకం క్రింద నెలకు రూ 1,500 చెల్లిస్తామని ఇచ్చిన హామీ అమలు కాలేదన్నారు. ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల విషయంలో కూడా ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. పౌర సరఫరా వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు ఇంటి వద్దే అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో 183 మద్యం షాపులు, వేలాది బెల్ట్ షాపులు అనుమతించడం ఆందోళనకరమన్నారు. మద్యం విక్రయాల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే ఉద్యమాలకు దిగుతామని మహాసభ హెచ్చరించినట్లు తెలిపారు.మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

సయ్యద్ షర్మిల

కంకణాల రమాదేవి

నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

ఐద్వా నూతన అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ షర్మిల, కంకణాల రమాదేవి, ఉపాధ్యక్షురాలుగా జి. ఆదిలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా కె. లక్ష్మీ ప్రసన్న, దర్శి శారా, కోశాధికారిగా నెరుసుల మాలతి, కమిటీ సభ్యులుగా ఎస్‌కె.నాగూర్ బి, బి. రాజ్యలక్ష్మి, కె.రాజేశ్వరి, బంకా పద్మ, బి.గోవిందమ్మ, ఎస్‌కె. షమీల, అంగలకుర్తి విశ్రాంత, తాండవ లక్ష్మి, కె.ధనలక్ష్మి, ఎస్‌కె.రెహనా, డి. నారాయణమ్మ, ఎ. మాధవి మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

పద్ధతి మార్చుకోకపోతే.. టెర్మినేట్ చేస్తా..

ఐసిడిఎస్ అధికారులకు కలెక్టర్ హెచ్చరిక

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

'డిపార్ట్మెంట్ తరపున చేయాల్సిన కనీస విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండే వారికి ఉద్యోగం ఎందుకు?... పద్ధతి మార్చుకోకపోతే టెర్మినేట్ చేస్తా...' అని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా హెచ్చరించారు. ఐసిడిఎస్ అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డిపార్ట్‌మెంట్ తరపున అందిస్తున్న సేవలు, సిబ్బంది - ఖాళీలు, ఎంతమంది చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేయించుకున్నారు, వాటిని నిర్వహిస్తున్న భవనాలు సొంతమా,అద్దెవా అనే వివరాలపై కలెక్టర్ చర్చించారు. ఐసిడిఎస్ పీడీ సువర్ణ ఆయా వివరాలను కలెక్టరుకు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 12 రకాల రిజిస్టర్లు ఉంటాయని తెలిపారు. పిల్లల హాజరు, ఎత్తు, బరువు, గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం పంపిణీ, వాక్సినేషన్, సెక్టార్ మీటింగ్స్ నిర్వహణ లాంటి వివరాలను ఆ రికార్డులలో నమోదు చేస్తారని చెప్పారు.దీనిపై కలెక్టర్ స్పందిస్తూ పిల్లల ఎత్తు, బరువుకు సంబంధించిన వాస్తవ వివరాలను కాకుండా, ఊహాజనిత వివరాలను కొందరు నమోదు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. సూపర్‌వైజర్లు, సిడిపిఒలు ఈ విషయాలను సమగ్రంగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని పీడీని కలెక్టర్ ఆదేశించారు. అప్పటికీ అంగన్‌వాడీల పనితీరులో మార్పు రాకపోతే నిబంధనల ప్రకారం నోటీసులు ఇచ్చి విధుల నుంచి తొలగిస్తానని చెప్పారు. ఈ సమావేశంలో డిసిపిఒ దినేష్ కుమార్, సిడిపిఒలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

బుచ్చయ్య చౌదరిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే విజయ్ కుమార్

బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-మద్దిపాడు

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే బిఎన్. విజయ్ కుమార్ గురువారం పరామర్శించారు. ఒంగోలు కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పెద్దకొత్తపల్లి మాజీ సర్పంచి పోతినేని బుచ్చయ్య చౌదరిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి బుచ్చయ్య చౌదరి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అన్నంగి గ్రామానికి చెందిన రాయపాటి సుశీల, చీమకుర్తి పట్నం అంబేద్కర్ కాలనీకి చెందిన చావబత్తిన వెంకటేశ్వర్లును పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, రాయపాటి శ్రీనివాసరావు, కంకణాల గోపి, తాతినేని రాము, కొనిజేటి ధనుష్,పి సాయి చరణ్ ఉన్నారు.

నేడు ఎంపిటిసిలకు శిక్షణ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

డిపిఆర్‌సి ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆదేశాల మేరకు పంచాయతీ అభివృద్ధిపై ఎంపిటిసిలు, సర్పంచులు, కార్యదర్శులకు శుక్రవారం ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ తేళ్ల రవికుమార్ తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు ఎంపిటిసిలు, సర్పంచులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు.

హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపండి

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యాలయాలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ విద్యాలయాల్లో, హాస్టళ్లలోని ఖాళీలు, మౌలిక సదుపాయాలు, సొంత, అద్దె భవనాలు, ఆహార నాణ్యత, వైద్యపరీక్షలు, మెనూ అమలు, సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అధికారులు ప్రతి వారమూ హాస్టళ్లను తనిఖీ చేసి వివరాలను నివేదించాలన్నారు. పిల్లల ఆరోగ్య సమస్యలను తేలికగా తీసుకోకుండా పూర్తి స్థాయి వైద్యసేవలు అందించాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు..ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్. లక్ష్మానాయక్, బీసీ సంక్షేమ అధికారి కె.నిర్మల జ్యోతి, గిరిజన సంక్షేమ అధికారి ఎల్.వరలక్ష్మి, వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

విద్యార్థి నాయకులపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులపై 9 సంవత్సరాల క్రితం పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసును న్యాయస్థానం గురువారం కొట్టివేసింది. 2017 జూలై 23న విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ సమస్యల పరిష్కారం కోసం నాయకులు ప్రగతి భవనం వద్ద శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. రాకపోకలకు అడ్డంకులు కలిగించారన్న కారణంతో ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ, సిఐటియు నాయకులు సహా పలువురిపై 143, 186, 341 ఆర్/డబ్ల్యూ 149 ఐపిసి సెక్షన్ల కింద కేసు బనాయించారు. ఈ కేసుపై 9 సంవత్సరాలుగా విచారణ కొనసాగింది. మూడవ అదనపు మేజిస్ట్రేట్ కోర్టు పోలీసులు పెట్టిన కేసు నిలదీయలేనిదని తేల్చికొట్టివేసింది. ఈ కేసులో బి.రఘురామ్ (కెవిపిఎస్), సిహెచ్.సుధాకర్, సిహెచ్.వినోద్ (ఎస్‌ఎఫ్‌ఐ), కెఎఫ్.బాబు (డివైఎఫ్‌ఐ), చిన్నపరెడ్డి (ఎస్‌ఎఫ్‌ఐ), కల్పన (సిఐటియు), అత్తింటి శ్రీనివాసరావు, శ్రీరాం శ్రీనివాసరావు తదితరులు నిందితులుగా ఉన్నారు. ఈ కేసును న్యాయవాది ఢీకొల్లి ఏడుకొండలు వాదించారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న దాత

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలానికి చెందిన కుమ్మరి వెంకటేశ్వర్లు, తన్నీరు రమణయ్య సహకారంతో ప్రధానోపాధ్యాయుడు అర్రిబోయిన రాంబాబు రూ.4 లక్షల విలువైన 1000 జతల దుస్తులను మండల పరిధిల7ని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాంబాబు మాట్లాడుతూ మండల పరిధిలోని గవదగట్లవారిపాలెం, మల్లికార్జున నగర్, పకీరుపాలెం, బింగినపల్లి ఎస్‌సి, సోమరాజు పల్లి, పెద్దగొల్లపాలెం, అప్పాపురం జిపిఎస్, తాతయ్య కాలనీ, బాలిరెడ్డి నగర్, బాలయోగి నగర్, ఎంపీపీస్ ఆర్ఎస్ పాఠశాలలకు, మరికొన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు దుస్తులు అందజేయనున్నట్లు తెలిపారు. పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలనే సదుద్దేశంతో, దాతల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పాత శింగరాయకొండ గ్రామ అధ్యక్షుడు సవిడిబోయిన మురళి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాలల కమిటీ చైర్మన్లు పాల్గొని దాతలను సన్మానించారు.

హరిబాబును అభినందిస్తున్న నాయకులు

హరిబాబు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు సొసైటీ చైర్మన్ మక్కెన హరిబాబు, డైరెక్టర్లగా కోటపాటి వెంకటేశ్వర్లు, ఎరమోసు సుధాకరబాబు గురువారం భాద్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ హరిబాబుకు పలువురులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి బెల్లం జయంతిబాబు, మాజీ ఎంపిపి చదలవాడ చంద్ర శేఖర్, టిడిపి మండల అధ్యక్షుడు కామని విజయ కుమార్, బెజవాడ వెంకటేశ్వర్లు, టంగుటూరు ఉప సర్పంచి కామని వెంకటరావు, మక్కెన కోటేశ్వరావు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన ఎంపిడిఒ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఆయన స్వగ్రామమైన నాగులుప్పలపాడు మండలం వినోదరాయినిపాలెంలో ఈనెల 23న నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ తేళ్ళ రవికుమార్ తెలిపారు. జయంతి నిర్వహణ కోసం చేస్తున్న ఏర్పాట్లను గురువారం పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎంఇఒ రమణయ్య, డిప్యూటీ ఎంపిడిఒ మురళీమోహన్ , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేస్తున్న కలెక్టర్ అన్సారియా

చిత్తశుద్ధితో విధులు నిర్వహించండి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. కారుణ్య, ప్రత్యేక నియామక కోటాలో ఉద్యోగం పొందిన ముగ్గురికి గురువారం ఆమె నియామక పత్రాలను ఇచ్చారు. వీరిలో ఇద్దరు రెవెన్యూ విభాగంలో, మరొకరు వికలాంగుల సంక్షేమ శాఖలో విధులు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డ్రోన్‌లు పరిశీలిస్తున్న ఎస్ఐ తిరుపతిరావు

డ్రోన్ పర్యవేక్షణలో పోలీసు నిఘా

ప్రజాశక్తి - నిజాంపట్నం

ఫిషింగ్ హార్బర్ పరిసర ప్రాంతాల్లో మాదక ద్రవ్యాల నిర్మూలన, బహిరంగ మద్యపానం, పేకాట, కోడిపందాల నివారణలో భాగంగా ఫిషింగ్ హార్బర్ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమేరాలతో నిఘా ఉంచినట్లు ఎస్ఐ కందుల తిరుపతిరావు చెప్పారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా గట్టి భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని ప్రాంతాలను డ్రోన్ల నిఘాతో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అవాంచిత కార్యకలాపాలకు పాలప్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ మద్యపానం, పేకాటలు, కోడిపందాలు ఆడుతున్నట్లు గమనిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.

చిన్న దోమ.. పెద్ద ప్రమాదం

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని మోదేపల్లి పిహెచ్‌సి పరిదిలోని సింగరకొండపాలెంలో వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీహర్ష ఆధ్వర్యంలో దోమ కాటు ద్వారా వచ్చే జ్వరాలు ప్రమాదాలు అనే అంశంపై గురువారం ర్యాలీ, అవగాహన కల్పించారు. 1897 ఆగస్టు 20న ఎనాఫెలస్ అనే జాతికి చెందిన ఆడదోమ ప్యారా సైట్ ద్వారా మలేరియా జ్వరం వస్తుందని సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త హైదరాబాద్ సెంట్రల్ మలేరియా ల్యాబ్‌లో కనుగొన్నారని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ చెన్నయ్య, ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వరరావు, సూపర్వైజర్ సత్తార్, ఏఎన్ఎంలు ఏసమ్మ, సుజాత పాల్గొన్నారు.

నిజాంపట్నం : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దోమలు వ్యాప్తి చెందకుండా పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డిప్యూటీ ఇన్చార్జి ఎంపిడిఒ కుమారస్వామి ఫాగింగ్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కట్టా పోలేరమ్మ, ఉపసర్పంచ్ మార్కండేయులు, కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, బలగాని పొందు పాల్గొన్నారు.

రీ సర్వేపై సర్వేయర్లకు శిక్షణ

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక తహశీల్దారు కార్యాలయంలో విఆర్ఒలు, గ్రామ సర్వేయర్లకు రీ సర్వేపై శిక్షణ గురువారం నిర్వహించారు. రీ సర్వే డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏ గ్రామాల్లో రీసర్వే జరుగుతుందో రైతులకు తెలియజేయాలని అన్నారు. తహశీల్దారు కె రవికుమార్ మాట్లాడుతూ గ్రామ సర్వేయర్లు, విఆర్ఒలు సమన్వయంతో రీ సర్వే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ టి భాస్కరరావు, శుభ జ్యోతి, సత్యనారాయణ, శేషుబాబు, పావని, వసంతరావు, వలేరు రవి పాల్గొన్నారు.

మార్కాపురంలో కొవ్వొత్తులతో నిరసన

ప్రజాశక్తి-మార్కాపురం

ఎన్నికల సంఘం ఎన్నికల సమయంలో ఎన్నో అక్రమాలతో అధికారంలో ఉన్న పార్టీకి సహకరించడాన్ని కాంగ్రెస్‌తో పాటు వామపక్ష నేతలు ఖండించారు. ఎన్నికల కమిషన్ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ఇవిఎం మిషన్‌లలో గోల్‌మాల్ జరుగుతోందని ఆరోపించారు. ఎన్నికల సంఘం వ్యవహారాన్ని నిరసిస్తూ మార్కాపురం పట్టణంలో గురువారం రాత్రి ఓట్ చోర్... గద్దె చోర్... పై కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు.

కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్, సిపిఐ రాష్ట్ర నాయకులు అందె నాసరయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి డికెఎం రఫీ, సిపిఐ ఏరియా నాయకులు షేక్ ఖాశిం పాల్గొన్నారు.

సబ్సిడీపై డ్రోన్ అందజేత

ప్రజాశక్తి-పెద్దారవీడు

పెద్దారవీడు మండలంలోని దేవరాజుగట్టు గ్రామానికి చెందిన ఉదయ భాస్కర్ కిసాన్ డ్రోన్ గ్రూపుకు మంజూరైన డ్రోన్‌ను జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాసరావు గురువారం సాయంత్రం అందజేశారు. ఈ పంపిణీలో టిడిపి మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రూప్ సభ్యులతో పాటు గ్రామ రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఓ ఎన్.లక్ష్మీ నారాయణ. ఏఈఓ సునీల్ నాయక్, గ్రామ వ్యవసాయ సహాయకులు రాధ, గ్రూవు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

తనిఖీలు ముమ్మరంగా నిర్వహించండి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తూనికలు, కొలతల శాఖ ఆధ్వర్యంలోని షాపులపై తనిఖీలు ముమ్మరంగా నిర్వహించాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. స్థానిక జెసి ఛాంబర్‌లో తూనికలు, కొలతల అధికారులతో ఆయన గురువారం సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఎరువులు, పురుగు మందులు, విత్తనాల షాపులపై తనిఖీలు ముమ్మరంగా చేయాలని ఆదేశించారు. ఎల్‌పిజి డీలర్లు, పెట్రోల్ బంకులపై, మండల స్థాయి స్టాక్ పాయింట్లు, చౌక ధరల దుకాణాల్లో, సిమెంట్, స్టీల్ దుకాణాలు, బ్యాంకులు, ఆసుపత్రుల్లో, రైల్వే స్టేషన్, ఆర్టీసి బస్టాండ్, స్వీట్, బేకరీ, బంగారు దుకాణాల్లో తనిఖీలు చేయాలన్నారు. ఆయా షాపులపై తనిఖీలు చేసి నివేదికలు తనకు సమర్పించాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ప్రణాళిలకు

మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ

సిద్ధం చేయాలని జెసి సూచించారు. సమావేశంలో తూనికలు, కొలతల శాఖ సంయుక్త నియంత్రకులు ఎంఎస్ఎన్ మాధురి, ఉప నియంత్రకులు కె ఐజక్, అసిస్టెంట్ కంట్రోలర్ పి స్వర్ణ, ఒంగోలు ఇన్‌స్పెక్టర్ డి అనిల్ కుమార్, పొదిలి, మార్కాపురం ఇన్‌స్పెక్టర్‌లు ఎండి కరిముల్లా, ఎస్‌కె మోహిసిన్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు 'శ్రీ హర్షిణి' విద్యార్థిని

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు శ్రీ హర్షిణి జూనియర్ కళాశాల విద్యార్థిని గేరా అభిద్న ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో గేరా అభిద్న బంగారు పతకం అందుకున్నారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలలో భాగంగా ఈనెల 20, 21 తేదీలలో గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన ఏడు జిల్లాల నుండి ప్రాతినిధ్య వహించిన జోనల్ లెవెల్ పోటీలలో కాంస్య గెల్చుకున్నారు. ఈనెల 24న తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననుంది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ తమ

అభిద్నను అభినందిస్తున్న గోరంట్ల రవికుమార్

కళాశాలలో విద్య తోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గేరా అజయ్ కుమార్, శ్రీ హర్షిణి కరస్పాండెంట్ గోరంట్ల కవిత, కళాశాల డీన్ డి ఆంజనేయులు, జనరల్ మేనేజర్ శివరాం, ప్రిన్సిపల్ రమేష్ పాల్గొన్నారు.

వినాయక విగ్రహాలకు అనుమతులు తీసుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల

వినాయక చవితి ప్రతిమల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని డిఎస్పి గోగినేని రామాంజనేయులు అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పందిళ్ల ఏర్పాటుకు విద్యుత్తు, అనుమతులు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో సిఐ రాంబాబు పాల్గొన్నారు.

పంగులూరు : వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో వినాయక విగ్రహాల మండపాల ఏర్పాటుకు పోలీసు అనుమతులు తీసుకోవాలని రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు తెలిపారు.

అద్దంకి : వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సిఐ ఆరాధ్యుల సుబ్బారాజు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన గురువారం మాట్లాడారు. వినాయక వెబ్సైట్లో పేర్లు నమోదు చేసుకుని అనుమతులు పొందాలని చెప్పారు.

ఇంకొల్లు : వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసేవాళ్లు కమిటీగా ఏర్పడి ప్రభుత్వ అనుమతులు, నియమ నిబంధనలు పాటించాలని సీఐ రమణయ్య, ఎస్ఐ జి సురేష్ సూచించారు. విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.

గ్రామస్థులతో మాట్లాడుతున్న నక్క ఆనందబాబు

కోతకు గురైన పొలాల పరిశీలన

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని తిప్పలకట్ట గ్రామంలో కృష్ణ నది పరివాహక ప్రాంతంలో వరద తాకిడికి కోతకు గురైన పొలాలను శాసన సభ్యులు నక్కా ఆనందబాబు గురువారం పరిశీలించారు. కృష్ణ నదికి వరద వచ్చిన ప్రతిసారీ ఒడ్డు కోతకి గురవుతుందని, పొలాలు నదిలో కలిసి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. వచ్చే వేసవి నాటికి అంచనాలు సిద్దం చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. టిడిపి అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, ఎలవర్తి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వరద ఉధృతి పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - కొల్లూరు

ప్రకాశం బ్యారేజీ నుండి కృష్ణా నదిలోకి 5లక్షల క్యూసిక్కుల నీటిని వదలడంతో దోనేపూడి గ్రామం దగ్గర చిన్న రేవు చప్టాపై ప్రవహిస్తున్న వరద ఉధృతిని కలెక్టర్ జి వెంకట మురళి గురువారం పరిశీలించారు. పెసర్లంక దగ్గర అరవింద వారది బ్రిడ్జిపై నుండి కృష్ణ నదిలో ప్రవహిస్తున్న వరదను పరిశీలించిన అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడారు. వరద ఉధృతి పెరుగుతున్నందున లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయా గ్రామాల్లో రైతులు వరదలతో పంటలు దెబ్బతింటున్నాయని ఆయన దృష్టికి తెచ్చారు. పంట నష్టం అంచనా వేయాలని వ్యవసాయాధికారులకు సూచించారు. ప్రస్తుతం ప్రమాద స్థాయిలో వరద ప్రవాహం లేదని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గతేడాది వచ్చిన వరదల అనుభవాల ఆధారంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని తెలిపారు. పెసర్లంక, ఆవులవారిపాలెం, గాజులలంక గ్రామాలను పరిశీలించారు. కార్యక్రమంలో జెసి, రేపల్లె ఆర్డీఒ రామలక్ష్మి, తహశీల్దారు బి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ కె నరసింహారావు, టిడిపి మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ ఉన్నారు.

మాట్లాడుతున్న గుదె రాజారావు

వైద్య కళాశాలను ప్రభుత్వమే నిర్మించాలి

ప్రజాశక్తి - బాపట్ల

వైద్య కళాశాలను ప్రభుత్వ నిధులతోనే నిర్మించాలని బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు గుదే రాజారావు డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సిపిఎం నాయకులతో కలిసి 'మన బాపట్ల, మన వైద్య కళాశాల' నినాదంతో కార్యక్రమం నిర్వహించారు. వైద్య విద్య, వైద్యం, ఉపాధి, అవకాశాలు మెరుగుపడాలంటే మెడికల్ కళాశాలతోనే సాధ్యమని అన్నారు. పబ్లిక్, ప్రైవేటు పార్టనర్ షిప్ (పీపీపీ) పద్ధతిలో కాకుండా ప్రభుత్వ నిధులతోనే నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలని అన్నారు. కళాశాల నిర్మాణం పూర్తయితే గుంటూరు, విజయవాడ వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె శరత్, గడ్డం ఏలియా, జోసఫ్, కోపూరి రాజారావు, నూకతోటి కిరణ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

నల్ల చీరలు ధరించి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

బాపట్లలో వినతి పత్రం అందిస్తున్న అంగన్వాడీలు

భట్టిప్రోలులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి - రేపల్లె

అంగనవాడీల వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని సిఐటియు అనుబంధ అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ కోరారు. అంగన్వాడీల వేతనాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేసి, సంక్షేమ పథకాలు అమలు అయ్యేటట్లు, గ్రాట్యూటీ జీఓలో మార్పులు చేయాలని కోరుతూ దేశ వ్యాప్తంగా అంగన్‌వాడీలు బ్లాక్ డేలో భాగంగా స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నల్ల చీరలతో నిరసన తెలిపారు. సిడిపిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సిఐటియు అనుబంధ అంగన్‌వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ, ఏఐటియుసి అనుబంధ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ ఎస్ వాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. 2014 నుండి అంగన్‌వాడీలకు వేతనాలు పెంచలేదని, రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెంచలేదని అన్నారు. యాప్‌ల పనిభారం తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎన్ కృష్ణకుమారి, ఎస్ రాజ్యలక్ష్మి, డి జ్యోతి, టీ నిర్మల జ్యోతి, పర్వీన్ పాల్గొన్నారు.

బాపట్ల : అంగనవాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ప్రాజెక్టు కార్యాలయం వద్ద గురువారం బ్లాక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి నాయకురాలు శైలశ్రీ మాట్లాడారు. వేతనాలు పెంచాలన్నారు. అనంతరం సిడిపిఓ లక్ష్మీపార్వతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీతామహాలక్ష్మి, హేమమలిని, నన్నిబి, పద్మ, హైమ, నిర్మల పాల్గొన్నారు.

వేమూరు : అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని, లబ్ధిదారులకు ఇబ్బంది కరమైన ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలతో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బి అగస్టీన్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఫొటో క్యాప్చర్, ఒటిపి, ఎస్ఆర్ఎస్ యాప్ ద్వారా సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలుకు గంటల సమయం పడుతుందని అన్నారు. సరుకులన్నీ ఒక్కసారి రావడంలేదని తెలిపారు. ధర్నా అనంతరం తహాశీల్దారు సుశీలకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ లీడర్ పి బసవమ్మ, నాయకులు ఎం పద్మావతి, అన్నపూర్ణ, జి అమల, సునీత, భార్గవి పాల్గొన్నారు.

నిజాంపట్నంలో వినతి పత్రం అందజేస్తున్న కార్యకర్తలు

నిజాంపట్నం : అంగన్వాడీల వేతనాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దుచేయాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, గ్రాట్యూటీ జీఓలో మార్పులు చేయాలని బ్లాక్ డే నిరసన తెలిపారు. పల్లపట్లలో సిఐటియు ఆధ్వర్యంలో కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. సిడిపిఓ అనసూయకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి బేబీరాణి, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అంగన్‌వాడీ కార్యకర్తల డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతూ గురువారం బ్లాక్‌డే నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ నాయకురాలు బి రమాదేవి మాట్లాడారు. దేశవ్యాప్తంగా నల్ల జెండాతో నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. పనిభారం తగ్గించాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడి నాయకులు గృహలక్ష్మి, సూర్యలక్ష్మి, మమత, వాణి, కాంతమ్మ, రత్నకుమారి, రూపారాణి పాల్గొన్నారు.

కొల్లూరు : అంగనవాడి సెంటర్ నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పోషణ బాల సంజీవిని యాప్సకు సపోర్ట్ చేయడం లేదని, లబ్ధిదారులు పోటో క్యాప్సర్, ఓటిపి, ఎఫ్ఆర్ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టడం వలన ఇబ్బందులు పడుతున్నామని అంగన్‌వాడీలు గురువారం నిరసన తెలిపారు. తహాశీల్దారుకు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బొనిగల సుబ్బారావు, అంగనవాడీ యూనియన్ నాయకులు నీరజ, కాశి విశాలాక్షి, బాలత్రిపుర సుందరి, సుజాత, రమ పాల్గొన్నారు

వేటపాలెం : అంగనవాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. సిడిపిఒకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు, అంగనవాడీ యూనియన్ నాయకులు సులోచన, సంధ్య, లత, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

వేమూరులో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కొల్లూరులో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

వేటపాలెంలో ధర్నా చేస్తున్న అంగనవాడీ కార్యకర్తలు

ప్రమాదం వివరాలు సేకరిస్తున్న పోలీసులు

ఆగి ఉన్న బస్సును ఢీ కొన్న 'ఆర్టీసీ'

ప్రజాశక్తి - చీరాల

ఒంగోలు నుండి చీరాల వస్తున్న ఆర్టీసీ బస్సులోని ప్రయాణికులు దిగేందుకు విశాల్ మార్ట్ సమీపంలో బస్సు డ్రైవర్ ఆపారు. ప్రయాణికులు దించుతున్నారు. అయితే అదే సమయంలో ఒంగోలు నుండి చీరాల వస్తున్న మరో ఆర్టీసీ బస్సు గమనించకుండా వెనుక నుంచి ఢీ కొట్టింది. ఘటనతో రెండు బస్సుల్లోని ప్రయాణికులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. ప్రమాదవ సమయంలో రెండు ఆర్టీసీ బస్సుల్లో ఉన్న ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. రెండు బస్సులు ఢీకొనడంతో ఒక బస్సుకు ముందు వైపు, మరో బస్సుకు వెనుకవైపు అద్దాలు పగిలిపోయాయి. ప్రమాదం జరిగిన వెంటనే బస్సుల్లోని ప్రయాణికులు ఆటోల ద్వారా గమ్యస్థానాలు చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని డ్రైవర్లను అడిగి వివరాలు సేకరించారు. ఎలాంటి ప్రమాదం లేకపోవడంతో ఊపరి పీల్చుకున్నారు.

పంగులూరు పిఎసిఎస్ అధ్యక్షునిగా 'చిలుకూరి'

పంగులూరు సొసైటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం దృశ్యం

ప్రజాశక్తి - పంగులూరు

పంగులూరు పిఎసిఎస్ అధ్యక్షునిగా చిలుకూరి కోటేశ్వరరావు గురువారం పదవి ప్రమాణ స్వీకారం చేశారు. సొసైటీ సభ్యులు చిలుకూరి రామాంజనేయులు, తలపనేని సాంబశివరావు ప్రమాణం చేశారు. స్థానిక సొసైటీ దగ్గర జరిగిన కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు బాచిన చెంచు ప్రసాద్, కర్రీ వెంకట సుబ్బారావు మాట్లాడుడారు. సహకార సంఘాలు స్వయం ప్రతిపత్తితో రైతులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. సభకు రావూరి రమేష్ బాబు అధ్యక్షత వహించారు. సభలో భీమలింగేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు జాగర్లమూడి బుచ్చయ్య, రోటరీ అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, చింతల సహదేవుడు, కుక్క పల్లి ఏడుకొండలు, గుర్రం ఆదిశేకర్ పాల్గొన్నారు.

ముండ్లమూరు : పిఎసిఎస్ అధ్యక్షులుగా ముండ్లమూరుకు చెందిన మేదరమెట్ల వీరనారాయణ, డైరెక్టర్లుగా వేంపాడుకు చెందిన బోడపాటి చిన్న వెంకటరావు, తమ్ములూరుకు చెందిన ఆకుమల్ల కృష్ణారెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. పిడిసిసి బ్యాంక్ మేనేజర్ అద్దంకి రాఘవ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వీరనారాయణ మాట్లాడారు. రైతులకు కావలసిన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు సబ్సిడీపై అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఈఓ ఎస్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు బేతపూడి బ్రహ్మేశ్వరరావు, మేదరమెట్ల వెంకట్రావు, బద్రి గోపాలరెడ్డి, జి అంజిరెడ్డి, టిడిపి మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, టిడిపి గ్రామ అధ్యక్షులు మేదరమెట్ల పిచ్చారావు, టిడిపి నాయకులు వీరపనేని రంగ, బేతపూడి రామారావు, జి రంగనాయకులు, ఎం కొండలరావు, జి శేషగిరిరావు, ఎం కోటేశ్వరరావు, కాసా అంజిరెడ్డి, బోడపాటి పెద్ద వెంకటరావు, సోమేపల్లి సుబ్బారావు, ఎం సుబ్బారావు, సోమేపల్లి శ్రీను, పి ఏడుకొండలు, తాతపూడి తెల్లయ్య, కుమిత పేరారెడ్డి పాల్గొన్నారు.


సొసైటీ అధ్యక్షులుగా వీరనారాయణ ప్రమాణ స్వీకారం


వైసీపీ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంటున్నారు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోసుకుంటుందని, చట్టం కూడా అధికార పార్టీకి చుట్టంగా మారిందని వైసీపీ ఇన్‌ఛార్జి వరికుట్టి అశోక్ బాబు ఆరోపించారు. మండలంలోని చింతమోటులో వైసిపి చేపట్టిన 'బాబు షఉరిటీ, మోసం గ్యారెంటీ' కార్యక్రమానికి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ అధికారులే తొలగించేందుకు ప్రయత్నించటం పట్ల వివాదం నెలకొన్నది. అధికారులు త్యుత్సాహం చూపిస్తున్నారని అన్నారు. తహశీల్దారు మేక శ్రీనివాసరావు, ఎంపిడిఓ ఎస్ వెంకటరమణ, సిఐ, ఎస్ఐ శివయ్య రాజ్యాంగబద్ధులుగా విధులు నిర్వహించ కుండా పాలక పాలకపక్షానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పేకాట విచ్చలవిడిగా పెరిగిపోయిందని అన్నారు. ఊరురా బెల్ట్ షాపులతో మద్యం ఏరులై పారుతుందనిఅన్నారు.

వృద్ధులను సత్కరిస్తున్న ఎంపిడిఒ రాజేష్ బాబు

వృద్ధులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - వేటపాలెం

వృద్ధుల దినోత్సవం సందర్భంగా వయో వృద్ధులను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మేడబలిని రాజేష్ బాబు మాట్లాడారు. మండలలోని అక్కయ్యపాలెం పంచాయతీ మాచర్ల మోహనరావు కాలనీలో ప్రిపేర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రిపేర్ సీనియర్ ఎంప్లాయిస్ ఎం వెంకటేశ్వర్లు, ఎస్‌వి రమణారెడ్డి, కో ఆర్డినేటర్ టి ఆశ, ప్రిపేర్ సిబ్బంది దేవమని, స్వాతి, రాజకుమారి, నాగజ్యోతి, శ్రీలేఖ, మెర్సి, పావని, మయూరి, హెప్సిబా, మంజులపాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ హరిబాబు

గుడ్ టచ్..బ్యాడ్ టచ్‌పై అవగాహన

ప్రజాశక్తి - చీరాల

ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు డిఎస్పి మోయిన్ సూచనలతో మండలంలోని ఈపురుపాలెం, బోయినవారి పాలెం రోడ్డులోని ఆదర్శ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శక్తి బృందం అవగాహన కల్పించారు. ఈపురుపాలెం ఎస్ఐ చంద్రశేఖర్ యాదవ్, శక్తి బృందం ఎస్ఐ ఏ హరి బాబు, కానిస్టేబుల్ కె సుబ్బారావు నిర్వహించారు. ఈవ్‌టీజింగ్, బాల్య వివాహాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా ఇబ్బందులు పెడితే 100, 112కు కాల్ చేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రిన్సిపల్ జి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని ఉప్పుటూరు అంగన్‌వాడి కేంద్రం వద్ద హెూమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ హ్యాండ్ వాష్ ప్రాధాన్యత వివరించారు. శ్వాసకోస, జీర్ణాశయ వ్యాధులు 70శాతం నిర్మూలించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త బాలస్యామల, సిహెచ్‌ఒ శృతి, ఆశ కార్యకర్త మేరి, రత్న కుమారి పాల్గొన్నారు.

ప్రపంచ చరిత్ర తెలుసుకొనేందుకు

పుస్తక పఠనం తప్పనిసరి

- విద్యార్థులు సామాజిక స్పృహ కలిగించే పుస్తకాలూ చదవాలి
- ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్
- కొనసాగుతున్న ఒంగోలు పుస్తక మహోత్సవం

తెలకపల్లి రచనల పరిచయ సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ విఠపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రపంచ చరిత్ర, గాజా యుద్ధం, ఆర్యుల వలస వంటి అంశాలు తెలుసుకోవాలంటే పుస్తక పఠనం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఒంగోలు పుస్తక మహోత్సవం గురువారం నాడు విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ మాట్లాడారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విజ్ఞానం పెంచే, సామాజిక స్పృహ కలిగించే పుస్తకాలు కూడా తప్పనిసరిగా చదవాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యార్థులను కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయడం దుర్మార్గమని, తమ తరం చందమామ, కథలు, గారడీలతో పాటు ఇతర పుస్తకాల పఠనమే అనర్గళంగా మాట్లాడే శక్తిని ఇచ్చిందని అన్నారు. ప్రపంచ దేశాలు అన్ని పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు చదవాలని విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాయని గుర్తుచేశారు. ఏపీ యూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ మనోహర్ నాయుడు తదితరులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు పుస్తకాల ఎంపికపై మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ముందుగా పుస్తక ప్రియుల ర్యాలీ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, సాహితీ వేత్తలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

'తెలకపల్లి' రచనల పరిచయ సభ

ఒంగోలు పుస్తక మహోత్సవం సందర్భంగా ప్రముఖ రచయిత తెలకపల్లి రవి రచనల పరిచయ సభ జరిగింది. ప్రజాశక్తి బ్యూరో ఇన్‌ఛార్జి ఎస్‌వి. బ్రహ్మం అధ్యక్షతన జరిగిన సభలో శాసనమండలి మాజీ సభ్యులు వి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ పుస్తకాలకు పాఠకులు కరువైన దుర్భిక్ష పరిస్థితి అలుముకుంటున్న తరుణంలో ఒకేసారి ఆరు పుస్తకాలు ఆవిష్కరణ చేపట్టడం తెలకపల్లి రవికి, ప్రజాశక్తి పబ్లిషర్స్‌కే సాధ్యమైందన్నారు. సమాజ పరిణామాలను, మార్క్సిస్టు కోణంలో స్పృశించన వ్యక్తిగా ఆయనను ప్రశంసించారు. కాగా సామాజిక అంశాలను స్పృసిస్తూ అరుంధతి రాయ్ వంటి రచయితలు రాసిన 27 పుస్తకాలను కేంద్రం ఒకేసారి బ్యాన్ చేయడం అత్యంత దుర్మార్గం అన్నారు.

ప్రస్థానం వర్కింగ్ ఎడిటర్ సత్యాజీ మాట్లాడుతూ కాల్పానిక అంశాలకు చోటు ఇవ్వకుండా సంఘటనలు, వాస్తవాలను ప్రతిబింబింపజేస్తూ రచన గావించడం తెలకపల్లికే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా గుజరాత్ గోద్రా ఘటన మొదలు, గాజా సంఘటనలపై ఆయన రాసిన పుస్తకాల గురించి విశ్లేషించారు. జాషువ సాహిత్య వేదిక నాయకులు జి.నారాయణరావు మాట్లాడుతూ శ్రమజీవుల కష్టాలను పాటల రూపంలో రచించిన తెలకపల్లి అభినందనీయులన్నారు. సాహితీ స్రవంతి వేదిక కన్వీనర్ సత్యారాజన్ మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసంపై రవి రాసిన పుస్తకాలు ప్రాచుర్యం పొందినట్లు పేర్కొన్నారు. ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు దశరథ మాట్లాడుతూ పాటల రచనలతో కళా రంగాన్ని బ్రతికించిన వ్యక్తి రవి అని కొనియాడారు. ప్రజాశక్తి బుక్‌హౌస్ జనరల్ మేనేజర్ కె.లక్ష్మయ్య మాట్లాడుతూ తెలకపల్లి అన్ని రంగాల్లో రాసిన 70 పుస్తకాలు తాము ప్రచురించినట్లు, అన్నీ మార్క్సిస్టు కోణంలో రాసిన గ్రంథాలుగా పేర్కొన్నారు. తొలుత రవి రాసిన ఆరు పుస్తకాలను సభలో ఆవిష్కరించారు.

ఉత్సాహంగా ఒంగోలు కళా ఉత్సవాలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సిపిఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా గురువారం నాడు కళా ఉత్సవాల్లో పాట, కళల ప్రాధాన్యాన్ని ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు ప్రశంశించారు. సిబిఎన్ రీడింగ్ రూమ్ హాలులో జరిగిన సభకు చిన్నం పెంచలయ్య అధ్యక్షత వహించారు. సినీ గేయరచయిత ఎస్.కె. మీరా పార్టీ కళా ఉద్యమ చరిత్రను గుర్తు చేశారు.



వికలాంగుల పింఛన్లు ఏరివేత

- సెప్టెంబర్ నుంచి 3,592 పెన్షన్ల నిలుపుదల
- యర్రగొండపాలెం, దర్శిలో రికార్డు స్థాయిలో తొలగింపు..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కూటమి ప్రభుత్వం వికలాంగుల పింఛన్లను అనర్హుల పేరుతో పెద్ద సంఖ్యలో తొలగించే చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వికలాంగులు, సంపూర్ణ వికలాంగుల జాబితాలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అనర్హులను తొలగించాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఆ మేరకు ఈ ఏడాది జనవరి మొదలు జులై వరకు ప్రభుత్వ యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ప్రకాశం జిల్లాలో 8 నియోజకవర్గాల్లో 3,340 మంది వికలాంగులు, 252 మంది సంపూర్ణ వికలాంగులను అనర్హులుగా తేల్చి వారికి నోటీసులు జారీ చేసింది.

మొత్తం 3592 మందికి నోటీసులు..

జిల్లాలో వికలాంగుల కోటాలో పెన్షన్ పొందుతున్న 32,875 మందిలో 3,592 మంది అనర్హులుగా పేర్కొంటూ గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా నోటీసులు అందజేశారు. వీరందరినీ రీవెరిఫికేషన్ చేసి 3,340 మంది అనర్హులుగా గుర్తించినట్లు డిఆర్డిఏ శాఖ ప్రకటించింది. వికలాంగుల కోటాలో నెలనెలా రూ.ఆరు వేలు పెన్షన్ పొందుతున్న వారిలో రీవెరిఫికేషన్ అనంతరం 567 మందికి 60 ఏళ్ల నిండటంతో వారికి వద్ధాప్య పింఛన్ కింద బదలాయిస్తూ ఆ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా నోటీసులు జారీ చేసింది. నెలనెలా రూ.15 వేలు పొందుతున్న పూర్తి వికలాంగులకు (వీల్ ఛైర్, బెడ్ రిడెన్, మస్క్యులర్ డీస్ట్రోఫీ వ్యక్తులు) జిల్లాలో 1224 మందిలో 252 మందిని అనర్హులుగా తేల్చారు. కాగా 392 మందిని వికలాంగుల పెన్షన్‌కు బదలాయిస్తూ వారికి నోటీసులు అందజేశారు. కాగా మరో 103 మందిని వద్ధాప్య పెన్షన్‌కు బదలాయిస్తూ నోటీసులు ఇచ్చారు.

ఉదాహరణకు సింగరాయకొండకు చెందిన పూర్తి వికలాంగుల పెన్షనర్ మోరుబోయిన సుబ్బమ్మ (నెం.1081132339) నిర్దేశించిన వైకల్యం 85 శాతం పైబడి లేనందున వికలాంగుల పెన్షన్‌గా రూ.6 వేలు పొందేందుకే అర్హురాలిగా తేల్చారు. అదే సచివాలయ పరిధిలో వికలాంగుల కోటాలో రూ.6 వేలు పెన్షన్ పొందే అచ్యుత కృష్ణమూర్తి (నెం.108564944)కు నిర్దేశించిన వైకల్యం 40 శాతం పైబడి లేనందున వికలాంగుల పెన్షన్ రూ.6 వేలు రద్దు చేసి.. 60 ఏళ్ల నిండినందున వృద్ధాప్య పెన్షన్ రూ.4 వేలు పొందేందుకు అర్హులుగా పేర్కొన్నారు.

సెప్టెంబర్ నుంచి పెన్షన్ రద్దు

జిల్లాలో అనర్హుల పేరున పెన్షన్ నిలిపివేసే జాబితాలో రికార్డు స్థాయిలో యర్రగొండపాలెం నియోజకవర్గంలో 980, దర్శి నియోజకవర్గంలో 558 ఉన్నాయి. తరువాత స్థానాల్లో గిద్దలూరు నియోజకవర్గంలో 514, కొండేపి నియోజకవర్గంలో 439, కనిగిరి నియోజకవర్గంలో 404, ఒంగోలు నియోజకవర్గంలో 304, మార్కాపురం నియోజకవర్గంలో 216, సంతనూతలపాడు నియోజకవర్గంలో 177 పెన్షన్లు సెప్టెంబర్ నుంచి నిలిపివేయనున్నారు.